క్లుప్తంగా

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

వేంసూరు: మండల పరిధిలోని మర్లపాడులో కొలువుదీరిన సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బాబాను తీరొక్క పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సాయినాధుడికి ప్రత్యేక పూజలు



ఎర్రుపాలెంలోని శ్రీసాయి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు, భీమవరం, ఎర్రుపాలెం గ్రామాల్లోని శ్రీసాయి బాబా ఆలయాల్లో సాయిబాబాకి గురువారం అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేసి.. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. మండలకేంద్రంలోని ఆలయంలోని శ్రీసాయి ఆలయంలో తెల్లపాలెం గ్రామానికి చెందిన గంగుల గోపయ్య - అనసూర్యమ్మ దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కంచర్ల వెంకటస్వామి, దొడ్డా సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీలక్ష్మీనృసింహ సుదర్శన హోమం



హోమ పూజల్లో పాల్గొన్న భక్తులు

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని శ్రీగీతాజ్ఞాన మందిరంలో గల శ్రీపార్థసారధిస్వామి ఆలయంలో ఏకాదశి సందర్భంగా గురువారం సుదర్శన్ ఆళ్వార్‌కు పంచామృతాభిషేకాలు, శ్రీలక్ష్మీనృసింహ సుదర్శన హోమం, పూర్ణాహుతి వైభవంగా నిర్వహించారు. యజ్ఞాచార్యులు, తిరుమలాచార్యులు, అర్చక స్వామి కృష్ణచైతన్యాచార్యులు ఆధ్వర్యంలో విశేష పూజలు, హోమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొత్తూరు రాజా, బాలా లీలాకృష్ణారావు, ఏపూరి పురుషోత్తం, వెంకటేశ్వరరావు, శంకర్‌రావు, భాస్కర్‌రావు, నరేష్, సుబ్బారావు, పుష్పావతి, శారద, సత్యావతి, రూన్సీ, లక్ష్మీ, రత్నకుమారి పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి భూమి పూజ



భూమిపూజ చేస్తున్న దృశ్యం

ఏన్కూరు: మండలంలోని బురదరాఘవాపురం గ్రామంలో శ్రీ రామాలయం పుణఃనిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆయల నిర్మాణానికి భూమిపూజ చేశారు. వడ్లమూడి వెంకటేశ్వరరావు(రమణ) దంతులచే పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న రూన్సీ

కారేపల్లి: సమగ్ర శిక్ష ఉద్యోగులతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి.రూన్సీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన మాస్‌లైన్ మండల కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న పోరాటానికి తమ పార్టీ మద్దతుగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్‌వీ రాకేష్, గుగులోత్ తేజనాయక్, పులకాని సత్తిరెడ్డి, బండారి కోటేష్, వేములపల్లి వీరన్న, రఘుపతి, ధరావత్ సక్రు, శ్రీను, చల్లా రాజు, కొయ్యల శ్రీనివాస్ పాల్గొన్నారు.

చకచకా సీహెచ్‌సీ పనులు

ఇప్పటికే 80శాతం భవన నిర్మాణం పూర్తి

- త్వరలోనే అందుబాటులోకి వైద్య సేవలు
- పెరగనున్న వైద్య సిబ్బంది
- ప్రజలకు తప్పనున్న ఇబ్బందులు



కల్లూరులో నిర్మాణం పూర్తి కావొస్తున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్

కల్లూరు: కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండేళ్ల క్రితం అప్‌గ్రేడ్ అయ్యింది. ప్రభుత్వ ఆస్పత్రి భవనం శిథిలావస్థకు చేరడంతో.. దాని స్థానంలో నూతన భవనం మంజూరు అయ్యింది. ఈ పీహెచ్‌సీ పరిధిలో కల్లూరు ఏ, బీ, పేరువంచ, కొర్లగూడెం, బత్తులపల్లి, పుల్లయ్యబంజర్ గ్రామాల్లో పల్లె దవాఖానాలు ఉన్నాయి. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రత్యేక చొరవ తీసుకొని కల్లూరులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మంజూరుకు రూ. 10.50 కోట్లు నిధులు మంజూరు చేయించారు. భవన నిర్మాణానికి జనవరి, 2022న నాటి ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుతో శంకుస్థాపన చేయించారు. ప్రస్తుత ఆస్పత్రి భవనం 1977లో నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ప్రారంభించారు.

అందుబాటులోకి వైద్య సేవలు..

ప్రస్తుతం ఉన్న ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐదుగురు వైద్యులు అందుబాటులో ఉండాల్సి ఉండగా ముగ్గురు మాత్రమే వైద్య సేవలు అందిస్తున్నారు. కమ్యూనిటీ హెల్త్ సంటర్ ప్రారంభమైతే 50 పడకలతో సంపూర్ణంగా అన్ని వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. కల్లూరు మండల, చుట్టు పక్కల ప్రాంతాల వారు ఈ వైద్య సేవలను వినియోగించుకునే వీలు ఉంది. ప్రత్యేక విభాగాలలో జనరల్ సర్జన్, పిడియాట్రిక్ (చిన్న పిల్లల వైద్యులు), గైనకాలజిస్ట్, అనస్తీసియా (మత్తు డాక్టర్), ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్, జనరల్ ఎండీ, ఎంబీబీఎస్ వైద్యులు అందుబాటులోకి రానున్నారు. దీనికి తోడు ఎక్స్‌రే ప్లాంట్‌కు రేడియాలజిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్‌లు, అంబులెన్స్ తదితర మెరుగైన, అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. మరో నాలుగు నెలల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభం కానుంది. ఇప్పటికే 80 శాతం భవన నిర్మాణం పూర్తి అయ్యింది. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కోసం కల్లూరు మండల ప్రజలు ఎదురు చూస్తున్నారు.

అన్ని విభాగాల్లో వైద్య సేవలు..



కల్లూరులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభమైతే అన్ని ప్రత్యేక విభాగాలలో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. వైద్యులు, సిబ్బంది సంఖ్యపెరుగుతుంది. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 6 పడకలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

– డాక్టర్ నవ్యకాంత్, మెడికల్ ఆఫీసర్

సౌలభ్యంగా ఉంటుంది..



కల్లూరు మండల కేంద్రంలో సీహెచ్‌సీ ప్రారంభమైతే ప్రజలకు వైద్య సేవలకు సౌలభ్యంగా ఉంటుంది. ప్రస్తుతం వైద్య సేవలకై ఖమ్మం, తిరువూరు, హైదరాబాద్, విజయవాడ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. నూతన ఆస్పత్రిలో అన్ని సేవలు అందుబాలో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి.

– పెద్దబోయిన దుర్గాప్రసాద్, కల్లూరు

మంత్రికి భక్త సమ్మేళనం ఆహ్వానపత్రిక



మంత్రికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న నిర్వాహకులు

సత్తుపల్లి: సత్తుపల్లిలో ఈనెల 28, 29వ తేదీల్లో జరగనున్న తెలుగు రాష్ట్రాల స్థాయి శ్రీరామకృష్ణ, వివేకానంద భావ ప్రచార పరిషత్ భక్త సమ్మేళనానికి హాజరుకావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని నిర్వాహకులు కోరారు. ఈ సందర్భంగా గురువారం సత్తుపలికి వచ్చిన ఆయనకు ఆహ్వానపత్రిక అందజేశారు. అనంతరం తోట రమేష్ ఇంట్లో శుభ కార్యానికి మంత్రి హాజరుకాగా, ఉపాధ్యాయులు దాసరి ఫణికుమార్‌రెడ్డి, బొందలపాటి శ్రీనివాసరావు, తాళ్లూరి సత్యనారాయణ కుటుంబాలను పరామర్శించారు. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబుతో పాటు డాక్టర్ మట్టా దయానంద్, తుళ్లూరి బ్రహ్మయ్య, తోట సుజలరాణి, మందపాటి ముత్తారెడ్డి, తుంబూరు కృష్ణారెడ్డి, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మలిరెడ్డి మురళీరెడ్డి, కొత్తూరు ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

పలువురికి పరామర్శ..

కల్లూరురూరల్: మండలంలోని నారాయణపురం మాజీ సర్పంచ్ అంకిరెడ్డి కనకదుర్గమ్మను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పరామర్శించారు. ఇటీవల ప్రమాదంలో గాయపడిన ఆమెను పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. అలాగే, పాయపూర్‌లో కాంగ్రెస్ నాయకులు ఊటుకూరు చంద్రశేఖర్‌శర్మ, ఏపూరి కోటయ్య కుటుంబాలను కూడా మంత్రి పరామర్శించారు. నాయకులు ఊటుకూరు సందీప్, ఏపూరి గణేష్, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఏసురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో...

వేంసూరు: మండలంలోని కందుకూరులో మార్కెట్ వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్పరెడ్డి కుమార్తె వివాహ వేడుకతోపాటు కొప్పుల చెన్నారెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో బుధవారం రాత్రి జరగగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి తదితరులు పాల్గొన్నారు.

యేసు మార్గం అనుసరణీయం



మహిళలకు చీరలను అందజేస్తున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్

కారేపల్లి: యేసు మార్గం అనుసరణీయమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యాన కారేపల్లి మండలంలో ఏర్పాటు చేసిన ప్రేమవిందులో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పలువురు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫెలోషిప్ మత బోధకులు తన్నీరు మధు, గండమాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, నర్సింగ్ శ్రీనివాసరావు, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి టోనీ, తలారీ చంద్రప్రకాశ్, ధరావత్ వినోద్, గోపాల్, ఉమాశంకర్, యాకుబ్ పాల్గొన్నారు.

అనాథలకు చీరలు పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న ఇశ్రాయేలు

తల్లాడ: తల్లాడలో స్థానిక బస్టాండ్ కాంప్లెక్స్‌లో గురువారం బ్రదర్ ఇశ్రాయేలు ఆధ్వర్యంలో అనాథలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇశ్రాయేలు మాట్లాడారు. పేదలకు, వృద్ధులకు సేవ చేయడంలోనే ఆనందం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటి బాబురావు, నారపోగు ప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..

భక్త సమ్మేళనానికి రూ.25వేల విరాళం..



రూ.25వేల చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లిటౌన్: ఈ నెల 28, 29వ తేదీల్లో సత్తుపల్లిలో జరుగుతున్న రామకృష్ణ భావ ప్రచార పరిషత్ తెలంగాణ 6వ భక్త సమ్మేళనానికి గురువారం శారధ రెసిడెన్సీ, రామకృష్ణ యోగా సమితి తరఫున చల్లగుళ్ల అప్పారావు అందించిన రూ.25,000 చెక్కును.. ఎమ్మెల్యే మట్టా రాగమయి నిర్వాహకులకు అందించారు. కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి సత్తుపల్లి అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, ప్రైవేట్ స్కూల్స్ బాధ్యులు నాయుడు వెంకటేశ్వరరావు, పులి శ్రీనివాసరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు పాల్గొన్నారు.


మృతుడి కుటుంబానికి..



సఖినవీడులో నగదు అందజేస్తున్న సేవా సమితి సభ్యులు

ఎర్రుపాలెం: మండలంలోని సఖినవీడులో గురువారం అనారోగ్యంతో కనపర్తి ప్రసాద్(33) మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని గురువారం స్థానిక ధర్మ యువ సేవాసమితి సభ్యుడు ఊటుకూరు రత్నాకర్ పరామర్శించారు. మృతుని అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం అందించాడు. కార్యక్రమంలో సభ్యులు సురేష్, కాంతారావు, ప్రభాకర్, దేవదానం, రత్నకాంత్, సంతోష్, పవన్ తదితరులున్నారు.

చిన్న బీరవల్లిలో..



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

బోనకల్: మండలంలోని చిన్న బీరవల్లి గ్రామానికి చెందిన తొర్లపాటి ఏసు ఇటీవల మృతి చెందాడు. ఈయన కుటుంబాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుడు చంద్ర శ్రీనివాసావు పరామర్శించి రూ.6వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో రమేష్‌బాబు, రాజు, అశోక్, రాహుల్, సామేలు, నాగు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కలెక్టర్ అభినందన



కలెక్టరేట్ నుంచి వచ్చిన లేఖ

కొణిజర్ల: ఇటీవల వచ్చిన వరదల కారణంగా నష్టపోయిన ఖమ్మం వాసులకు.. కొణిజర్ల సమత సూపర్‌జెమ్స్ విద్యార్థులు రూ.35 వేలు ఆర్థిక సాయం అందించిన విషయంపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందించారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్ నుంచి పాఠశాలకు లేఖ అందింది. స్కూల్ ప్రిన్సిపాల్, స్టాఫ్, విద్యార్థులను అభినందిస్తూ లేఖలో పేర్కొన్నారు. ఈ విషయంపై పలువురు గ్రామస్తులు సమత సూపర్‌జెమ్స్ విద్యార్థులను అభినందించారు.

'అనుమతి లేకుండా విగ్రహం ఏర్పాటు'

తల్లాడ: తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్‌లో అనుమతి లేకుండా బీజేపీ నేతలు వాజ్‌పేయి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సహేతుకం కాదని రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు నారపోగు వెంకట్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రింగ్ సెంటర్‌లో గతంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటుకై దళిత సంఘాలు, ప్రజాస్వామిక వాదులందరూ వినతులందిస్తే పట్టించుకోకుండా.. ప్రస్తుతం ఎలాంటి అనుమతులు లేకుండానే వాజ్‌పేయి విగ్రహాన్ని ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని తల్లాడ పంచాయతీ అధికారులను అడిగితే ఎటువంటి అనుమతులు లేవని తెలిపారని.. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయటం జరుగుతుందన్నారు.

శ్రీనివాస్ అరెస్ట్ సరికాదు : మాజీ ఎమ్మెల్యే

వైరా: బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అరెస్ట్ చేయడం సరికాదని మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి విమర్శించారు. శ్రీనివాస్‌కు కనీస సమాచారం ఇవ్వకుండా అరెస్ట్ చేయడం సహేతుకం కాదన్నారు. శ్రీనివాస్‌ను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ నాయకురాలు వీరమ్మ మృతి

చింతకాని: మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పగడాల వీరమ్మ(95) అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుపల్లి భాస్కర్, కూరపాటి కిషోర్, కొండపల్లి శేఖర్‌రెడ్డి, జమ్ముల కృష్ణారెడ్డి, మద్దిని లక్ష్మయ్య, సీపీఐ నాయకులు ఏపూరి రవీంద్రబాబు, తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

విశ్రాంత ఉపాధ్యాయుడు..

కళ్ల నేత్రనిధికి దానం

వేంసూరు: వేంసూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు దాసరి వెంకటరామిరెడ్డి(84) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన తన మరణం అనంతరం తన నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి అందించాలని కోరడంతో.. కుమారులు సత్యనారాయణరెడ్డి, అమరారెడ్డిలు సత్తుపల్లి లైయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం నేత్రనిధికి దానం చేశారు. వెంకటరామిరెడ్డి మృతిపట్ల పలువురు నాయకులు, పూర్వవిద్యార్థులు సంతాపం వ్యక్తం చేశారు.



పూజ నిర్వహిస్తున్న అర్చకుడు

ముగిసిన మండల పూజలు

మధిర: మధిర పట్టణంలోని లడక్ బజార్ అయ్యప్ప నగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో 41రోజుల పాటు కొనసాగిన మండల పూజలు గురువారంతో ముగిశాయి. ప్రతి సంవత్సరం మధిర అయ్యప్పస్వామి ఆలయంలో.. శబరిమలైలోని అయ్యప్ప స్వామికి జరిగే మండల పూజల మాదిరిగానే ఇక్కడ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ పూజల్లో ప్రతిరోజు వేకువ జామునే గణపతి హోమం, అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహంతో శివేలి ప్రదర్శన, అనంతరం స్వామివారికి 18 రకాల ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించడం, సాయంత్రం తిరిగి శివేలి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ఉత్సవాలలో పల్లి వేట, స్వామికి ఆరట్టు నదీ స్నానం (చక్రస్నానం) కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. కార్తీకమాసం ప్రారంభం నుంచి మాల ధారులకు నిర్వహిస్తున్న అన్నదానం 55 రోజుల పాటు కొనసాగింది. మండల పూజలు చివరి రోజున ఆలయ కమిటీ నిర్వహకులు భక్తులకు సేవా పురస్కారాలను అందజేశారు. పూజలను కేరళ అర్చకులు శబరి దినేష్, అర్చకులు దేవంభట్ల కుమారస్వామి, మధుస్వామిలచే నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు చలువాది ధర్మారావు, చలువాది శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు, అయ్యప్ప భక్తులు బత్తుల శ్రీనివాసరావు, చెరుపల్లి శ్రీధర్, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, పాశికంటి గాంధీ, కుందా పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

భట్టి కృషితో తొలగిన సమస్య



మామునూరులో పోల్ షిఫ్టింగ్ పనులు చేస్తున్న అధికారులు, కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి

ఎర్రుపాలెం: మండలంలోని పలు గ్రామాల్లో పేరుకుపోయిన విద్యుత్ సమస్యలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో పరిష్కారానికి నోచుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. గత కొంతకాలంగా 18గ్రామాల్లో లోవోల్టేజీ సమస్య, లైన్ల క్రాసింగ్, ఓవర్‌లోడ్ ట్రాన్స్‌ఫార్మర్ తదితర సమస్యలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లడంతో.. పనుల నిమిత్తం రూ. 1.30కోట్ల నిధులు మంజూరు చేయగా.. అధికారులు పనుల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో వైరా డీఈ శ్రీనివాస్, మామునూరు ఏఈ గణేష్, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ మంత్రి సిద్దారెడ్డి సేవలు చిరస్మరణీయం..

మండలంలోని బనిగండ్లపాడులో గురువారం మాజీ మంత్రి శీలం సిద్దారెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి సిద్దారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు పిచ్చిరెడ్డి, నర్సింహారావు, అక్కిరెడ్డి, కృష్ణారావు, సత్యనారాయణరెడ్డి, వెంకటరెడ్డి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ఎర్రజెండా

సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మధిర: పేదలకు ఎర్రజెండా అండగా ఉంటుందని సీపీఐ మండల కార్యదర్శి వూట్ల కొండలరావు అన్నారు. గురువారం ఖమ్మంలో జరిగిన సీపీఐ శత వసంతోత్సవాలకు మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి నుంచి ప్రత్యేక బస్సులో పార్టీ కార్యకర్తలు తరలి వెళ్లారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్ రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల: మండలంలోని కొణిజర్లలో గురువారం సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ జెండాను సీనియర్ నాయకుడు గడ్డం లక్ష్మయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు స్వర్ణ రమేష్, తండు సోమయ్య, తోటపల్లి సీతారాములు, గడ్డం శ్రీను, రజాక్, పుల్లయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రామారావు ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొణిజర్ల: జెండా ఆవిష్కరిస్తున్న సీనియర్ నాయకుడు గడ్డం లక్ష్మయ్య

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

వేంసూరు: వేంసూరు మండలం వైఎస్ బంజర్‌కు చెందిన చిలకా భూదేవి, తదితరులకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సిఫారసుతో మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గురువారం అందజేశారు. తొలుత రాయుడుపాలెంలో జరిగిన ఇస్సంపల్లి బాలకృష్ణ కుమార్తె విష్ణుప్రియ వివాహానికి ఆయన హాజరయ్యారు. సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌తో పాటు పాగట్ల వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, కెంపు రాజు, వీసంపల్లి మోహనరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



మహిళకు చెక్కు అందజేస్తున్న వెంకటవీరయ్య

ఇరువురిపై కేసు నమోదు

వేంసూరు: వేంసూరులో బెల్ట్ షాపు నడుపుతన్న తిప్పిశెట్టి మానస, భర్త వెంకటకృష్ణ లను వేంసూరుకు చెందిన యేసు రాంబాబు, అతని కుమారుడు మణి దాడి చేసి గాయపరచారు. గురువారం బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వంగవీటి రంగా వర్ధంతి



వైరా: మోహన రంగా చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కాపు సంఘం నాయకులు

వైరా: వైరా పట్టణంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గురువారం వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, రేచర్ల సత్యం, మాదినేని రాము, కట్ల శ్రీకాంత్, నాగేశ్వరరావు, సీతారాములు, శ్రీకాంత్, సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఏన్కూరులో రంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఏన్కూరు: మండలంలో వంటివీటి మోహన రంగా వర్ధంతి వేడుకలు కాపుసంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాపుసంఘం నాయకులు పాల్గొన్నారు.